ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.12.2024 సమయం.12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశాన్ని సమర్ధవంతంగా నడిపేందుకు పార్లమెంటు సజావుగా పని చేయాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు
2. మూడు కొత్త నేర చట్టాల అమలును ఈ రోజు ఛండీఘడ్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోది జాతికి అంకితం చేస్తారు.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ రోజు నుంచి అయిదు రోజుల పాటు ఓడిశాలో పర్యటిస్తారు.
4. ఇజ్రాయెల్, హేజ్బుల్ల మధ్య జరుగుతున్న పరస్పర దాడులతో ఫ్రాన్స్ అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం వీగిపోయింది.

----------------------------

**RIJIJU-PARLIAMENT**

మన దేశాన్ని సమర్ధవంతంగా నడిపేందుకు పార్లమెంటు సజావుగా పని చేయాలని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు పార్లమెంట్ కార్యకలాపాలకు ప్రతిపక్షాలు అంతరాయం కలిగించడం గురించి ప్రస్తావిస్తూ ఆయన పార్లమెంట్ కార్యకలాపాలకు అడ్డు తగిలితే దేశం ప్రతిపక్ష ఎంపీలే అందరి కంటే ఎక్కువగా నష్టపోతారని అన్నారు. పార్లమెంటులో గందరగోళం తమకి కానీ

దేశ ప్రయోజనాలకు గాని మంచిది కాదని అనేకమంది ప్రతిపక్ష సభ్యులు గుర్తించారని అంటూ ఈరోజు నుంచి పార్లమెంట్ సజావుగా నడవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు  పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో నెలకొన్న ప్రతిష్టంబన అంతం చేసేందుకు ప్రభుత్వం ప్రతిపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయి. లోక్ సభ, రాజ్యసభ సజావుగా పని చేసేలా సహకరించాలని ఇరుపక్షాలు అంగీకారానికి వచ్చాయి లోక్సభ స్పీకర్ ఓం బిర్లా ఆధ్వర్యంలో పార్లమెంట్ భవనంలో వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఈ మేరకు అంగీకారం కుదిరింది. లోకసభలో ఈనెల 13, 14 తేదీల్లో రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చిన 75 వ సంవత్సరం సందర్భంగా ప్రత్యేక చర్చ కార్యక్రమం జరుగుతుందని ఈ చర్చ రాజ్యసభలో 16, 17 తేదీల్లో జరుగుతుందని ఆయన చెప్పారు.

**NSD**

---------------------------

**PAR – PROTEST**

ప్రముఖ వ్యాపార సంస్థ పై లంచం ఆరోపణలతో సహా పలు సమస్యలకు వ్యతిరేకంగా ఇండి కూటమి ఎంపీలు ఈరోజు పార్లమెంట్ భవనం కాంప్లెక్స్ వద్ద నిరసన చేపట్టారు. లోక్ సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్,  RSP నేత  ఎన్ కె ప్రేమ చంద్రన్, RJD నేత మీసా భారతి తదితరులు ఈ నిరసనలో పాల్గొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతు వ్యతిరేక విధానాలను  ప్రోత్సహిస్తున్న మోదీ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా తాము నిరసన తెలుపుతున్నామని కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ అన్నారు. సమాజ్వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ...

శీతాకాల సమావేశాలు మొదలైనప్పటి నుండి, సంభాల్ ఘటన అంశాన్ని లేవనెత్తేందుకు తమ పార్టీ ప్రయత్నిస్తోందని, ఈ అంశంపై పార్లమెంటులో చర్చ జరగాలని సమాజ్ వాది పార్టీ కోరుకుంటుందని ఆయన అన్నారు.

**NSD**

----------------------------

## LS WEAVERS

చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరంగా పనిచేస్తున్నందున జాతీయ చేనేత కమిషన్ ను ఏర్పాటు చేసే ఆలోచన లేదని, చేనేత కార్మికులకు ప్రభుత్వం ఆర్థికంగా కూడా సహాయం చేస్తోందని జౌళి శాఖ మంత్రి మినిస్టర్ గిరిరాజ్ సింగ్ అన్నారు. ఈరోజు లోక్ సభలో అయన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ.. దేశంలో 26 లక్షల మంది చేనేత కార్మికులు ఉండగా, అందులో 72 శాతం మంది మహిళలు ఉన్నారని చెప్పారు. చేనేత కార్మికుల కోసం చిన్న సముదాయాల అభివృద్ధి కార్యక్రమం, చేనేత మార్కెటింగ్ సహాయం, భారీ సముదాయాల అభివృద్ధి కార్యక్రమం, చేనేత కార్మికుల సంక్షేమం వంటి పలు పథకాలలో ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన సందర్భంగా గుర్తు చేశారు.

**NSD**

---------------------------------

## PM-CHANDIGARH

మూడు కొత్త నేర చట్టాల అమలును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు జాతికి అంకితం చేస్తారు. పరివర్తనాత్మకమైన మూడు కొత్త చట్టాలను విజయవంతంగా అమలు చేస్తున్న సందర్భంగా జరుగుతున్న ఒక కార్యక్రమంలో ఆయన ఈరోజు మాట్లాడతారు చండీగఢ్లో జరిగే ఈ కార్యక్రమంలో భద్రమైన సమాజం అభివృద్ధి

చెందిన భారత్ శిక్ష నుంచి న్యాయం వరకు అనే ఇతివృత్తంతో ఒక కార్యక్రమం జరుగుతుంది. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరికత సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అతినీయం అనే ఈ కొత్త చట్టాలను ఒకటో తేదీన దేశంలో అమల్లోకి తీసుకువచ్చారు. సమకాలీన సమాజం అవసరాల మేరకు మరింత పారదర్శకమైన సమర్ధవంతమైన న్యాయ వ్యవస్థను దేశానికి ఇచ్చేందుకు ఈ చట్టాలను ప్రవేశపెట్టారు. ఈ చట్టాలను ఆచరణాత్మకంగా అమలు చేయడం వల్ల ఇప్పటికే నేర న్యాయవ్యవస్థను ఏ విధంగా తిరిగి తీర్చిదిద్దుతోందో ఈ కార్యక్రమంలో వివరిస్తారు.

**NSD**

-------------------------

**JAISHANKAR - NATIONAL SECURITY:** ఆర్థిక నిర్ణయాలు, పెట్టుబడికి సంబంధించిన నిర్ణయాలు తీసుకునేటప్పుడు జాతీయ భద్రత అంచనా వేయాలి అని విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ చెప్పారు. ఆర్థిక అత్యంత కీలకమైన ఈ తరుణంలో నిదాన నిర్ణేతలు ఆర్థిక నిర్ణయాలకు జాతీయ భద్రత అంశాన్ని కూడా ఒక ప్రాతిపదిక చేయాలని న్యూఢిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య భాగస్వామ్య సదస్సులో విదేశీ వ్యవహారాల మంత్రి చెప్పారు. వాణిజ్య నిర్ణయాల్లో కూడా జాగ్రత్త వహించాలని ప్రపంచవ్యాప్తంగా ఉన్న వాణిజ్యం సప్లై చెయిన్ల పరిస్థితి ముందు ఉండే విధంగా లేదని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇటువంటి ప్రాతిపదికలను కొత్తగా అన్ని దేశాలు అమలు చేస్తున్నాయని అంటూ భారత్ కూడా దీనిని ప్రాతిపదికగా మార్చుకోవాలని అన్నారు.

**NSD**

-------------------------------

**PREZ-ODISHA VISIT:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇవాల్టి నుంచి ఒడిశాలో ఐదు రోజులపాటు పర్యటిస్తారు. ఈ సాయంత్రం భువనేశ్వర్ చేరుకొని రాష్ట్రపతి పండిట్ రఘునాథ్ ముర్ము కొత్త విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు పూరిలో శ్రీ జగన్నాథ ఆలయాన్ని ఆమె సందర్శిస్తారు గోప బంధు ఆయుర్వేద మహా విద్యాలయ 75వ వార్షికోత్సవానికి హాజరు కావడంతో పాటు బ్లూ ఫ్లాగ్ బీచ్ లో నౌకా దినోత్సవ కార్యక్రమానికి కూడా రాష్ట్రపతి హాజరవుతారు. నౌకాదళ ప్రధానాధికారి Admiral Dinesh K Tripathi నేతృత్వంలో జరిగే భారత నౌకా దినోత్సవం సందర్భంగా భారత నౌకాదళం తన పటిమను ప్రదర్శిస్తుంది. 1971 లో భారత పాకిస్తాన్ యుద్ధంలో కీలకమైన నౌకాదళ దాడి Operation Trident వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో 15 నౌకలు, జలాంతర్గాములు 40 కి పైగా యుద్ధ విమానాలు ప్రదర్శనలో ఉంటాయి. భారత సముద్ర భద్రత కాపాడేందుకు తన కృత నిశ్చయాన్ని ప్రతిఫలిస్తూ భారత నౌకాదళం, MiG-29K Hawk fighter jets ద్వారా గగనతల విన్యాసాలు, జలాంతర్గామి ఆపరేషన్స్, యుద్ధ నౌకల నుంచి రాకెట్ ప్రయోగాలు మొదలైన విన్యాసాలు జరుపుతుంది.

**NSD**

-----------------------

**VICE PRESIDENT - MUMBAI VISIT:** ఉపరాష్ట్రపతి Jagdeep Dhankhar ఈరోజు ముంబై లో పర్యటిస్తారు. Central Institute for Research

on Cotton Technology శతాబ్ది వ్యవస్థాపక దినోత్సవానికి ఆయన హాజరౌతారు. శతాబ్ది స్తంభాన్ని ఆవిష్కరిస్తారు.

**NSD**

---------------------------

**PM - STALIN TALKS**

తమిళనాడు రాష్ట్రంలో వరదల పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి MK స్టాలిన్ టెలిఫోన్లో సంభాషించారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్రానికి సాధ్యమైన అన్ని సహాయాలు, మద్దతును అందిస్తామని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు.

**NSD**

--------------------

**PM - RAJENDRA PRASAD**

మన దేశ మొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ జయంతిని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగ పరిషత్ కు ఛైర్మన్ గా భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేయడంలో రాజేంద్రప్రసాద్ ఎనలేని కృషి చేశారని ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ వేదికగా గుర్తుచేశారు. మన రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, దేశ ప్రజలకు రాజేంద్రప్రసాద్ జీవితం, ఆశయాలు మరింత స్ఫూర్తిదాయకంగా మారాయని అన్నారు.

**NSD**

---------------------

**SOUGAMYA BHARAT ABHIYAN:** యాక్సిసిబుల్ ఇండియా

క్యాంపెయిన్ అనే సౌగమ్య భారత్ అభియాన్ ఈరోజు 9వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుంది. దివ్యాంగులకు అందుబాటులో ఉండే సమ్మిళిత భారత్ ను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, రవాణా, దివ్యాంగుల హక్కులు, అవసరాల గురించి అవగాహనపై పెంపొందించడంతో పాటు, బహిరంగ ప్రదేశాలలో వాటిని మరింత అందుబాటులోకి తీసుకురావడం ఈ ప్రచారం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రజా రవాణాతో పాటు విద్యాపరమైన అవకాశాలను అందిస్తూ ఈ ప్రచారం లక్షలమంది దివ్యాంగులను గౌరవంగా జీవించేలా చేసింది.

**NSD**

----------------------

**ISRAEL-LEBANON CEASEFIRE**: ఇజ్రాయెల్, హేజ్బుల్ల మధ్య కుదిరిన యుద్ధ విరమణ ఒప్పందం పూర్తిగా అమలు కాక ముందే ముక్కలైంది. సంధి అమల్లోకి వచ్చిన కొన్ని గంటలకే ఇజ్రాయెల్ జరిపిన విమాన దాడిలో లెబనాన్ లో 11 మంది మరణించారు.  ఫ్రాన్స్, అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ లెబనాన్ క్షిపణులను తమ గగనతలంలోకి పంపడంతో ఇజ్రాయెల్ బదులుగా ఈ విమాన దాడులు జరిపింది. లెబనాన్ లో లెబనాన్, సిరియా, ఇజ్రాయెల్ సరిహద్దులు కలిసే వివాదాస్పదమైన ప్రదేశం షెబా ఫార్మ్స్ లో ప్రధానంగా జరిగిన ఈ ఘర్షణలో మొదటి ఉల్లంఘున లెబనాన్ వైపు నుంచి జరిగిందని ఇజ్రాయెల్ ప్రకటించింది.

**NSD**

---------------------

**ROMANIA ELECTION RESULT**: రోమానియాలో అధికార సంకీర్ణంలో భాగమైన Social Democratic Party (PSD) పార్లమెంటరీ ఎన్నికల్లో ముందంజలో ఉంది. కేంద్ర ఎన్నికల బ్యూరో విడుదల చేసిన ఫలితాల ప్రకారం PSDకి సెనెట్ సభలో 22.12 శాతం vote, Chamber of Deputiesలో 21.9 శాతం వోట్ లభించాయి.

**NSD**

-----------------------

**GAURAV: MEENU** **DPP** **03.12.2024**

**RIJIJU-PARLIAMENT**

Parliamentary Affairs Minister Kiren Rijiju stressed that Parliament must function to effectively run the country. On the disruptions made by the opposition parties in Parliament, the Minister said that if the proceedings of Parliament are disrupted, then the country and the opposition MPs suffer the most. He said that many opposition MPs are realizing that disrupting the House is neither in the interest of the country nor in the interest of the opposition. He expressed happiness that the House will run smoothly from today onwards. Mr. Rijiju said that discussions will be held on the Constitution in the Lok Sabha on the 13th and 14th of December and in the Rajya Sabha on the 16th and 17th of December.

**<><><>**

**Parliament Team/1159 HRS**

**GAURAV: HC** **DPP** **03.12.2024**

**LS-WEAVERS**

Textiles Minister Giriraj Singh has said that there is no plan to form a National Weavers Commission as the government is continuously working for the welfare of the weavers. He said the center is also providing financial support to weavers. Replying to a supplementary question in the Lok Sabha today, Mr. Singh said there are over 26 lakh weavers across the country, of which 72 percent are women. He said the government is

implementing several schemes for weavers, such as the small cluster development program, handloom marketing assistance, mega cluster development program, and handloom weaver welfare.

**(S/B- Giriraj)**

**<><><>**

**Parliament Team/ mail/ 1136 hrs**

**GAURAV: MEENU DPP 03.12.2024**

**PAR-PROTEST**

INDIA bloc MPs today staged a protest at the Parliament House complex over the issues including alleged bribery charges against a prominent business group. Leader of Opposition in the Lok Sabha Rahul Gandhi of Congress, Sanjay Singh of Aam Aadmi Party, N. K. Premachandran of RSP, Misa Bharti of RJD and others took part in the protest. They were raising slogans against the government. Congress MP Shashi Tharoor alleged that members are protesting over the policies of the Modi government which are anti- farmer and promote crony capitalism.

**(S/B- SHASHI THAROOR)**

Speaking to the media, Samajwadi Party Chief Akhilesh Yadav said that his Party has tried to raise the issue of Sambhal incident since the beginning of the Winter Session of the Parliament. He said, Samajwadi Party wants discussion over this issue in the Parliament.

**(S/B- AKHILESH YADAV)**

**<><><> Parliament Team/1106 HRS**

**SHUKLA::ANJALI DP-I 03.12.2024**

**DAY PREZ - ODISHA VISIT**

President Droupadi Murmu will arrive Bhubaneswar this evening on a five-day visit to Odisha to attend several official programmes including Indian Navy Day tomorrow at the Blue Flag Beach in Puri. Soon after hre arrival, the President will unveil the new statue of Pandit Raghunath Murmu and visit Adim Owar Jarpa Jaher in Bhubaneswar. She is scheduled to visit the 12th century Sri Jagannath Temple in Puri tomorrow morning

and offer prayers to the Lords. She will also grace the 75th anniversary celebration of Gopabandhu Ayurveda Mahavidyalaya in Puri on the same day and head for the Blue Flag Beach in Puri tomorrow afternoon, where she will grace Navy Day as the Chief Guest. On Navy Day hosted by Chief of Naval Staff Admiral Dinesh K Tripathi, the Indian Navy will present a grand Operational Demonstration. The event marks the anniversary of Operation Trident, a critical naval offensive during the 1971 Indo-Pak War. The event will showcase over 15 ships, submarines, and more than 40 aircraft, with support from Marine Commandos and personnel from the Indian Army. Aiming to highlight the Navy's capabilities and its dedication to protecting India's maritime interests, it will demonstrate aerial manoeuvres by MiG-29K and Hawk fighter jets, combat exercises by MARCOS, submarine operations, amphibious landings, and rocket firing from warships. On Thursday, the President will attend the 40th Convocation of Odisha University of Agriculture and Technology in Bhubaneswar and be the Chief Guest at the inauguration of the New Judicial Court Complex in the city. President Murmu will be in her home district Mayurbhanj on Friday and Saturday to lay the foundation of various projects and interaction with students before returning to Delhi.

**Prakash Dash/ Bhubaneswar/Mail/0831**

**GAURAV** **DP-I**
**03.12.2024**

**PM-STALIN TALKS**

Prime Minister Narendra Modi today held a telephonic conversation with Tamil Nadu Chief Minister MK Stalin regarding the flood situation in the state. According to sources, the Prime Minister assured all possible help and support to the state.

**<><>PALLAVI/1049 HRS**

**GAURAV: MEENU** **DP-II**
**03.12.2024**

**ISRAEL-LEBANON CEASEFIRE**

The fragile ceasefire between Israel and Hezbollah unraveled on Monday as Israel launched its most extensive air campaign across Lebanon

since the recent truce agreement, resulting in at least 11 casualties. The escalation came after Hezbollah fired warning projectiles in response to alleged Israeli violations of the US and France-brokered agreement.

The violence centered around Mount Dov, a contested region known in Lebanon as Shebaa Farms, where the borders of Lebanon, Syria, and Israel intersect. Hezbollah initiated the exchange by launching two projectiles toward the disputed territory, prompting Israel to respond with widespread airstrikes targeting what it described as Hezbollah fighters, infrastructure, and rocket launchers across Lebanon. The 60-day ceasefire agreement, which mandated Hezbollah's withdrawal from southern Lebanon and Israel's troop pullback, has faced multiple violations from both sides. Hezbollah stands accused of weapons relocation and missile launches, while Israel has continued its military operations in response. This latest outbreak of violence stems from broader regional tensions that escalated in October following Hamas's surprise attack on Israel and the subsequent Israeli military response. The situation has displaced thousands of residents along both sides of the border, despite international calls for peace.<>

**<>Vinod Kumar/Dubai/MAIL/1048 HRS.**

**GAURAV DP-I 03.12.2024**

**SAUGAMYA BHARAT ABHIYAN**

Sugamya Bharat Abhiyan, also known as the Accessible India Campaign, is celebrating its 9th anniversary today. It is a transformative initiative aimed at creating an accessible and inclusive India for persons with disabilities. This campaign focuses on improving infrastructure, transportation, and public spaces to make them more accessible, while also raising awareness about the rights and needs of Divyangjan. From accessible public transport to inclusive educational initiatives, this campaign has enabled millions of Divyangjan to lead lives of dignity and respect. A report:

**[V/C- PALLAVI (In Netia)]**

***<u>Over the past nine years, the Accessible India Campaign has</u>***

***achieved significant milestones in creating a more inclusive environment for persons with disabilities. From retrofitting thousands of government buildings and transport facilities to developing sign language training programs and ensuring accessible TV content, this campaign is laying the groundwork for universal accessibility. Today, all 35 international airports and 55 out of 69 domestic airports are equipped with ramps, accessible toilets, helpdesks, lifts with Braille and auditory systems, along with aerobridges at international and customs airports. Nearly 709 have been made fully accessible, with over four thousand stations partially accessible. Around 6 per cent of buses are fully accessible, and nearly 30 per cent are partially accessible. Under this initiative, more than one thousand individuals have been trained in Indian Sign Language. Pallavi Parmar, Akashvani News, Delhi***

**<><>PALLAVI/1039 HRS**